ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
నల్లగొండ సూర్యాపేట యాదాద్రి
బుధవారం | 01 ఏప్రిల్, 2026 | పేజీలు : 06

# మహాలక్ష్మి పథకం మహిళల ఆర్థికాభివృద్ధికి సోపానం

## జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్



**ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్ :** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న మహిలక్ష్మి పథకం మహిళల ఆర్థికాభివృద్ధికి సోపానమని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని సూర్యాపేట ఆర్‌టిసి డిపోలో మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్సులో రూ.10వేల కోట్ల ఆదా చేసిన సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిధిగా హాజరై ప్రసంగించారు. ప్రజాపాలనలో భాగంగా ప్రవేశపెట్టిన మహాలక్ష్మి పథకం మహిళల ఆరోగ్యం, విద్య, ఉపాధి రంగాల్లో గొప్ప మార్పుకు నాంది పలికిందన్నారు. ఈ ఉచిత ప్రయాణ సౌకర్యం మహిళలకు ఆర్థిక విస్తరణ కల్పించడమే కాకుండా వారి కుటుంబాల అభివృద్ధికి ఎంతో తోడ్పడుతుందన్నారు. జిల్లాలో ఈ పథకం ద్వారా 290 కోట్ల మంది మహిళలు ఉచితంగా ప్రయాణించినట్లు వివరించారు. ఈ పథకం ద్వారా మహిళలు, విద్యార్థినీలకు కలిసి సుమారు రూ.10వేల కోట్ల మేర ఆదా చేసుకున్నారని అన్నారు. రోజు వారీ ప్రయాణ ఖర్చులను ఆదా చేసుకొని ఆ డబ్బును తరువాయి 2లో




# ప్రజాపాలన దరఖాస్తులు పోయే?

## ఆన్‌లైన్ రసీదు ఉన్నా ఫైల్ మాయం

## కట్టంగూర్ ఎంపీడీవో కార్యాలయం చుట్టూ ప్రదక్షణ

**ప్రజాపక్షం/నకిరేకల్ (కట్టంగూర్) :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన ప్రజా పాలనలో స్వీకరించిన దరఖాస్తుల భద్రతపై నల్గొండ జిల్లా కట్టంగూర్ మండలంలో అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. మండలంలోని చెర్వు అన్నారం గ్రామానికి చెందిన తేలు మౌనిక భర్త మల్లేష్ 2024 జనవరి 4న ఐదు గ్యారంటీల కోసం దరఖాస్తు చేసుకోగా,పిపిసిసి5/122 నంబర్‌తో ఆన్‌లైన్ నమోదు చేసినట్లు రసీదు ఇచ్చినట్లు తెలిపారు. మళ్లీ జులై 29, 2025న కూడా దరఖాస్తు చేసుకున్నాడు. అయితే గ్రామంలో ఇతరులకు పథకాల లబ్ది అందుతుండగా, తనకు మాత్రం ఎలాంటి ప్రయోజనం రాకపోవడంతో ఎంపీడీవో కార్యాలయంలో అధికారులను ఆశ్రయించాడు. ఆన్‌లైన్‌లో పరిశీలించగా దరఖాస్తు కనిపించలేదని అధికారులు చెప్పడంతో బాధితుడు ఫిబ్రవరి 23న కలెక్టర్ గ్రీవెన్స్ డేలో ఫిర్యాదు చేశాడు. స్పందించిన అధికారులు 26న బాధితునికి లేఖ రాశారు. ఆలేఖలో వారం రోజుల్లో మండల అధికారులు స్పందించి పరిష్కరించాలని జిల్లా అధికారులు ఆదేశించారు.
కానీ ఎంపీడీవో కార్యాలయంలో ఫైల్ కనిపించలేదని తేలడంతో అనుమానాలు మరింత పెరిగాయి. భద్రపరచిన ఫైలు ఎక్కడికి వెళ్లిందన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఎంపీడీవోను సంప్రదించగా తరువాయి 2లో

### డ్రైనేజ్ గుంతలతో నరకయాతన... నెలలు గడిచినా పునరుద్ధరణ లేకపాయే

### ప్రజలను ఇబ్బందులు వదిలి... రియల్ ఎస్టేట్‌కు ప్రాధాన్యం

### అత్యంత దయనీయస్థితిలో రాక్ హిల్స్ కాలనీ

# ప్రజలకు శాపంగా మారిన అభివృద్ధి పనులు

**ప్రజా-పక్షం/నల్లగొండ టౌన్ :** పట్టణంలో చేపట్టిన అభివృద్ధి ప్రజల జీవితాలను సులభతరం చేయాలి గానీ, ఇబ్బందులకు గురిచేస్తున్నాయి.. అండర్‌గ్రౌండ్ డ్రైనేజ్ పనులు ప్రజలకు ఉపశమనం కలిగించాల్సిన వేళ, ఇప్పుడు శాపంగా మారాయి.. నెలల క్రితం తవ్విన రహదారులు ఇప్పటికీ తరువాయి 2లో



# విద్యార్థుల భవిష్యత్తుకు మార్గదర్శకులు ఉపాధ్యాయులే




2




2

# జంతువుల పాలిట ప్రమాదకరంగా ప్లాస్టిక్ వ్యర్థాలు

## విద్యార్థుల భవిష్యత్తుకు మార్గదర్శకులు ఉపాధ్యాయులే

**ప్రజాపక్షం/దేవరకొండ :** 38 సంవత్సరాల పాటు ఉపాధ్యాయ వృత్తిలో అంకితభావంతో సేవలందించి దేవరకొండ లోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో మంగళవారం పదవీ విరమణ పొందిన ఉపాధ్యాయురాలు రెబెకా సదానందంను గౌరవ ప్రదంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపిన ఎంఎల్‌ఏ బాలునాయక్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అట్టడుగు వర్గాల నుండి విద్యను ఆయుధంగా తీసుకుని ఉపాధ్యాయ వృత్తిలో ప్రవేశించిన రెబెకా సదానందం మూడు దశాబ్దాలకు పైగా కాలంతో పాటు అపారమైన నిబద్ధత, క్రమశిక్షణ, సేవాభావంతో వేలాది మంది విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దిన మహనీయురాలని కొనియాడారు. ప్రభుత్వం కూడా విద్యా రంగ అభివృద్ధికి కట్టుబడి పని చేస్తూ ఉపాధ్యాయుల పాత్రను మరింత బలోపేతం చేస్తుందని తెలిపారు. అనంతరం రెబెకా సదానందం కు పుష్పగుచ్ఛం అందించి, శాలువాతో సన్మానం చేసి, విశ్రాంత జీవితం ఆరోగ్యకరంగా ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పున్న శైలజ వెంకటేశ్వర్లు, ఆలంపల్లి నర్సింహా, మార్కెట్ చైర్మన్ జమున మాధవరెడ్డి, వెంకటయ్యగౌడ్, వార్డు కౌన్సిలర్ సావిత్రి, ఎంఈవో మాతృనాయక్, ఉపాధ్యాయ సంఘాల నాయకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, నాయకులు పాల్గొన్నారు.

## కోదాడలో వీధికుక్కల స్వైర విహారం



గొర్రెల మందల్లా కుక్కల గుంపులు

భయం గుప్పెట్లో పట్టణ ప్రజలు

**ప్రజాపక్షం/కోదాడ:** కోదాడ మున్సిపాలిటి పరిధిలో కుక్కల బెడద నానాటికి పెరిగిపోతుంది. పట్టణంలోని ప్రధాన రహదారుల నుండి గల్లీల వరకు కుక్కలు గుంపులు గుంపులుగా చేరుతుండటంతో స్థానికులు తీవ్ర భయాందోళనలకు గురవుతున్నారు. కుక్కల గుంపులు వీధుల్లో తిరుగుతుండటంలో పిల్లలు వృద్ధులు బయటకు రావాలంటేనే వణికిపోతున్నారు. రోడ్డుపై వెళ్లే ద్విచక్ర వాహనాల వెంట కుక్కలు పడుతుండటంతో వాహనదారులు అదుపుతప్పి కిందపడి గాయపడుతున్నారు. రాత్రి వేళల్లో ప్రయాణం చేయడం ప్రాణసంకటంగా మారిందని కాలనీవాసులు వాపోతున్నారు. పట్టణంలో ఇంత జరుగుతున్నా మున్సిపల్ సిబ్బంది కళ్లముందే కుక్కలు తిరుగుతున్నా చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని వీటిని పూర్తిగా నియంత్రించడంలో అధికారులు విఫలమయ్యారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

# ప్రజా పాలన దరఖాస్తులు పోయే..?

**(మొదటిపేజి తరువాయి)**

కొంతమంది దరఖాస్తులను గ్రామ సభల సందర్భంగా గ్రామ సెక్రటరీలకు ఇచ్చినట్లు చెబుతున్నారని సమాచారం.దీంతో గ్రామ పంచాయతీల వద్ద ఫైళ్లు ఉన్నాయా లేక మధ్యలో మాయమయ్యాయా అన్న సందేహాలు వ్యక్తమవుతున్నాయి.ఇదే కాకుండా మండలంలోని మరికొన్ని గ్రామాల ప్రజా పాలన దరఖాస్తులు కూడా కనిపించడం లేదన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇతనొక్కడే బాధితుడా లేక మరికొందరి దరఖాస్తులు కూడా మాయమయ్యాయా అన్న చర్చ జరుగుతోంది. ప్రజా పాలన దరఖాస్తులే మాయమైతే పథకాల లబ్ది ప్రజలకు ఎలా అందుతుందన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.ఎక్కడ లోపం జరిగిందో అధికారులు విచారణ చేపట్టి బాధితులకు న్యాయం చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది.

**నాకు ప్రభుత్వ పథకాలు వర్తింపచేయాలి : తేలు మౌనిక**

నేను ఆన్లైన్‌లో దరఖాస్తు చేసుకున్నాను.పేద కుటుంబానికి చెందినవాణ్ని. ప్రభుత్వం నుంచి ఎటువంటి సంక్షేమ పథకాలు అందటం లేదు. ప్రజా పాలన ఐదు గ్యారంటీలు కూడా వర్తించడం లేదు.ఆన్లైన్‌లో నమోదు చేసినట్టు రసీదు ఇచ్చినా నాపేరు కనిపించడం లేదు.అధికారులు స్పందించి తగిన న్యాయం చేసి ఐదు గ్యారంటీలు వర్తించేలా చర్యలు తీసుకోవాలి తేలు మౌనిక భర్త అని కోరుతున్నారు.

**ప్రజా పాలన ఫైళ్లు మాయమవడం ఆందోళనకరం :గద్దపాటి సుధాకర్**

భద్రంగా ఉండాల్సిన దరఖాస్తులు ఎక్కడికి పోయాయో విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి. ఆన్‌లైన్‌లో నమోదు చేసిన ప్రతి దరఖాస్తు ఎంపీడీవో కార్యాలయంలో ఉండాలి. అర్హులైన ప్రతి దరఖాస్తుదారునికి ప్రభుత్వ పథకాలు వర్తింపజేసి న్యాయం చేయాలి డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు గద్దపాటి సుధాకర్ కోరారు.

# మహాలక్ష్మి పథకం మహిళల ఆర్థికాభివృద్ధికి సోపానం

**(మొదటిపేజి తరువాయి)**

కుటుంబ అవసరాలు, విద్య, ఆరోగ్యంపై వినియోగిస్తున్నారని తెలిపారు. ఉచిత బస్సు సదుపాయం మహిళల ఆర్థిక భద్రతకు పునాది వేస్తోందని చెప్పారు. ప్రభుత్వం ఇచ్చిన గొప్ప గౌరవమన్నారు. గ్రామీణ ప్రాంతాల నుంచి ఆసుపత్రులు, ఉద్యోగాలు, చిన్న వ్యాపారాల కోసం ప్రయాణించే మహిళలకు ఇది ఎంతో ఉపయుక్తంగా ఉందని చెప్పారు. బస్సు చార్జీల ఆదా కుటుంబ అవసరాలకు ఉపయోగపడుతుందని, ఈ పథకం కుటుంబాభివృద్ధికి దోహదం చేస్తోందని పేర్కొన్నారు. అనంతరం మహాలక్ష్మి ఉచిత బస్సులో ప్రతిరోజు ప్రయాణించే మహిళలను ఆయన సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్ష్మాది, డిడబ్ల్యుఓ నరసింహా రావు, ఆర్‌డిఓ వేణుమాధవ్, టిజిఎస్ఆర్‌టిసి డిప్యూటి రీజినల్ మేనేజర్ సుచరిత, అడిషనల్ డిఆర్‌డిఓ సురేష్, డిపో మేనేజర్ వి. సునీత, వార్డు కౌన్సిలర్ నామ అరుణ, సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజలకు శాపంగా మారిన అభివృద్ధి పనులు

**(మొదటిపేజి తరువాయి)**

పూడ్చకుండా అలాగే వదిలేయడంతో కాలనీ వాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.. ముఖ్యంగా 32వ వార్డు రాక్ హిల్స్ కాలనీ,రోడ్ నెంబర్10లో పరిస్థితి అత్యంత దయనీయంగా ఉంది. ఇటీవల ఓఆటో గుంతలో పడిన ఘటన స్థానికులను మరింత భయాందోళనకు గురి చేసింది. డ్రైనేజ్ పైప్‌లైన్ పనుల పేరుతో తవ్విన రోడ్లను పునరుద్ధరించకపోవడంతో కాలనీల్లో రాకపోకలు పూర్తిగా దెబ్బతిన్నాయి. ఎక్కడ చూసినా గుంతలు, మట్టి కుప్పలు, నిల్వ నీరు కనిపిస్తూ ప్రజల నిత్యజీవితాన్ని అస్తవ్యస్తం చేస్తున్నాయి.

రోడ్లు అసమానంగా ఉండటంతో బైక్‌లు జారిపడే ప్రమాదాలు రోజురోజుకు పెరుగుతున్నాయి. కార్లు, ఆటోలు తరచూ దెబ్బతింటుండగా,కొన్ని ప్రాంతాల్లో రోడ్లు పూర్తిగా తెగిపోవడంతో వాహనాలు వెళ్లే పరిస్థితి లేకుండా పోయింది. అత్యవసర సమయాల్లో అంబులెన్స్‌లు కూడా కాలనీల్లోకి నరకయాతనతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి.కాలనీల్లోని చెడు రోడ్ల కారణంగా విద్యార్థులు పాఠశాలలకు వెళ్లడం కష్టమవుతోంది. బస్సులు, ఆటోలు లోపలికి రాకపోవడంతో చిన్నారులు మట్టి, నీటిలో నడవాల్సిన పరిస్థితి నెలకొంది. ఉద్యోగస్తులు సమయానికి కార్యాలయాలకు చేరుకోలేక ఇబ్బందులు పడుతున్నారు. ఇది ఇలా ఉంటే వర్షాకాలంలో రోడ్లు పూర్తిగా బురదమయంగా మారి నడవడమే కష్టమవుతోంది. ఎండా కాలంలో దుమ్ము దూసుకెళ్లి శ్వాసకోశ సమస్యలు, అలర్జీలు పెరుగుతున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పనులు ప్రారంభించిన కాంట్రాక్టర్లు మధ్యలోనే వదిలేసి వెళ్లిపోతుండటంతో పరిస్థితి మరింత దారుణంగా మారిందని కాలనీ వాసులు ఆరోపిస్తున్నారు. మున్సిపల్ అధికారుల పర్యవేక్షణ లోపం స్పష్టంగా కనిపిస్తోందని విమర్శిస్తున్నారు.

**రియల్ ఎస్టేట్‌కు ప్రాధాన్యం**

కాలనీ చుట్టు కొత్త లేఅవుట్లలో మాత్రం సీసీ రోడ్లు, సదుపాయాలు వేగంగా పూర్తి అవుతుండగా,కాలనీలు మాత్రం నిర్లక్ష్యానికి గురవుతున్నాయనే విమర్శలు వినిపిస్తున్నాయి. ప్లాట్ల విక్రయాల కోసమే అభివృద్ధి పనులు జరుగుతున్నాయనే అభిప్రాయం ప్రజల్లో పెరుగుతోందిఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి డ్రైనేజ్ పనులను త్వరితగతిన పూర్తి చేసి, తవ్విన రహదారులను వెంటనే పునరుద్ధరించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. సమస్యలను పరిష్కరించకపోతే ఆందోళనలు చేపడతామని హెచ్చరిస్తున్నారు.

## సిఎం సహాయనిధి నిరుపేదలకు కొండంత అండ



కత్తి రవీందర్ రెడ్డి

**ప్రజాపక్షం/నాంపల్లి :** రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలనలో భాగంగా అందిస్తున్న సీఎం సహాయనిధి నిరుపేద కుటుంబాలకు కొండంత అండగా నిలుస్తుందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కత్తి రవీందర్ రెడ్డి అన్నారు. ఆరోగ్య సమస్యలతో బాధపడుతూ ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారికి ప్రభుత్వం అండగా నిలవాలనే ఉద్దేశంతో ఈ సహాయం అందిస్తున్నట్లు తెలిపారు. ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో 77 మంది బాధిత కుటుంబాలకు మంజురైన రూ.28,48,500 విలువైన సీఎం సహాయనిధి చెక్కులను లబ్ధిదారులకు మండల కేంద్రంలో మంగళవారం ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రవీందర్ రెడ్డి మాట్లాడుతూ వివిధ రకాల దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతూ ఆస్పత్రి ఖర్చుల కోసం ఇబ్బందులు పడుతున్న పేద కుటుంబాలు సీఎం సహాయనిధి ద్వారా లబ్ధి పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పూల వెంకటయ్య, సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సమాజ సేవలో భాగస్వాములు కావాలి



**ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్ :** ఉద్యోగ విరమణ అనంతరం సమాజ సేవలో భాగస్వామ్యం కావాలని ఆల్ ఇండియా బంజార సేవా సంఘ్ నాయకులు కోరారు. మంగళవారం సూర్యాపేట జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్‌గా విధులు పొందుతూ ఉద్యోగ విరమణ పొందిన తేజావత్ జయసీతారాం నాయక్‌ను ఆ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ సామాన్య రైతు కుటుంబంలో జన్మించిన సీతారాం నాయక్ ఉన్నత చదువులు చదివి 1989లో ఉద్యోగంలో చేరి వివిధ హోదాలో ఎన్నో ఉత్తమమైన సేవలు అందించారని కొనియాడారు. నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో కుటుంబ సభ్యులతో సంతోషంగా గడుపాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డిఐఈఓ భాను నాయక్, సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు లూనావత్ పాండు నాయక్, రాష్ట్ర కార్యదర్శి ధరావత్ వీరన్న నాయక్, జిల్లా అధ్యక్షులు గుగులోతు నాగు నాయక్, వివి నాయక్, నర్సింహా నాయక్, సోషల్ మీడియా జిల్లా కోఆర్డినేటర్ గుగులోతు వీరన్న నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## తహసీల్దార్‌గా గుమ్మి రాజశేఖర్ రెడ్డి



**ప్రజాపక్షం/పెన్‌పహాడ్ :** మండల నూతన తహశీల్దార్‌గా గుమ్మి రాజశేఖర్ రెడ్డి మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. నల్లగొండ జిల్లా నుండి పదోన్నతిపై బదిలీ అయి వచ్చిన ఆయన, కార్యాలయంలో శాస్త్రోక్తంగా బాధ్యతలు చేపట్టారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ మండల అభివృద్ధిలో తనవంతు సహకారం అందిస్తానని, ప్రజలకు రెవెన్యూ సేవలను పారదర్శకంగా, వేగంగా చేరవేస్తానని స్పష్టం చేశారు. ఇప్పటి వరకు ఇక్కడ తహశీల్దార్‌గా విధులు నిర్వహించిన ధరావత్ లాలూ నాయక్ సూర్యాపేటకు బదిలీ అయ్యారు. పదవీ బాధ్యతలు చేపట్టిన వెంటనే నూతన తహశీల్దార్ తన కార్యాచరణను ప్రారంభించారు. మండలంలోని గ్రామ పాలన అధికారులు (జిపిఓలు), కార్యాలయ సిబ్బందితో ప్రత్యేక సమావేశం నిర్వహించి, మండలంలోని రెవెన్యూ అంశాలపై సమీక్ష జరిపారు. ప్రజల సమస్యల పరిష్కారంలో సిబ్బంది అంకితభావంతో పనిచేయాలని, విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించరాదని దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది, పలువురు స్థానిక నాయకులు పాల్గొని నూతన తహశీల్దార్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

# జంతువుల పాలిట ప్రమాదకరంగా ప్లాస్టిక్ వ్యర్థాలు

పాడి గేదె పొట్టలో బట్ట పీలికలు, సంచులు, ప్లాస్టిక్ కవర్లు

శస్త్రచికిత్సతో తొలగించిన అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ పి.పెంటయ్య

**ప్రజాపక్షం/కోదాడ:** దినదినం జంతువులు పాలిట ప్రమాదకరంగా మారుతున్న ప్లాస్టిక్ వ్యర్థాలు ఈ మధ్య కాలంలో ఆవులు, గొర్రెలు, కోళ్లు, కుక్కలు, మేకల పొట్టల్లో తొలగించిన విషయం మరువనేలేదు. ఇప్పుడు పాడిగేదె పొట్టలో ప్లాస్టిక్ కవర్లతో పాటు పెద్ద ఎత్తున బట్టలు, గుడ్డ సంచులు, దారాలు కూడా బయట పడటం చూస్తుంటే మానవ ఉపయోగిత వ్యర్థాలు జంతువుల పాలిట ఎంత ప్రమాదకరంగా మారుతున్నాయో అర్థం అవుతుంది. చింతలపాలెం మండల నక్కగూడెం గ్రామానికి చెందిన రైతు పాడి గేదె వారం రోజులుగా మేత మేయకుండా పాలు ఆపివేసింది. అందుబాటులో ఉన్న వైద్యం అందిస్తున్నా రోజు రోజుకి పొట్ట ఉబ్బుతూ పేడ వేయడం ఆపేసింది. పొట్ట బాగా ఉబ్బిపోవడంతో ఆయాసం వచ్చి పడుకోలేక గడ్డి తినక కడుపునొప్పితో విలవిలలాడుతుంటే మెరుగైన వైద్యంకోసం మంగళవారం కోదాడ ప్రాంతీయ పశువైద్యశాలకు తీసుకవచ్చారు. గేదెను పరిక్షించిన అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ పి.పెంటయ్య ఎనిమిదవ నెల సూడితో ఉన్న గేదె పొట్టనిండా గ్యాస్ పేరుకుపోయినట్లు గుర్తించారు. పొట్ట బుబ్బి దూడకు కూడా శ్వాసకు ఇబ్బందిగా మారడంతో పొట్టకి శస్త్ర చికిత్స నిర్వహించారు. పొట్ట తెరవగానే ఒక్కసారిగా గ్యాస్‌తో కసరు నలువైపులా ఎగిసిపడింది. అనంతరం అరల పొట్టలో ఒక అరు మరొ అరకు కసరు వెళ్లకుండా అడ్డుపడిన వాటిని తీసి పరిశీలించగా పెద్ద మొత్తంలో బట్ట పిలికలు, గుడ్డ సంచులు, తాళ్లు, సుతీల్‌దారాలు ప్లాస్టిక్ కవర్లు వడితిరిగి రాయిలాగా బిగదీసుకుపోయాయి. అతికష్టం మీద అవన్ని తొలగించి



తిరిగి లోపల పొట్టని కండకాలను చర్మాన్ని కుట్రతో మూసి విజయవంతంగా శస్త్ర చికిత్స ముగించారు. చికిత్స అనంతరం అరోగ్యంగా తిరుగుతున్న గేదెను ఫాల్ ఆఫ్ చికిత్స కోసం దగ్గరలోని బంధువుల ఇంటికి తరలించారు. అనంతరం అసిస్టెంట్ డైరెక్టర్ మాట్లాడుతూ నక్కగూడెం కృష్ణానది ఒడ్డున ఉన్నందున జనాలు వాడి పడేసిన బట్టలు, సంచులు, ప్లాస్టిక్ తదితరాలు నీటి ప్రవాహనానికి ఒడ్డుకు వస్తాయని గేదె అక్కడ మేయడానికి వెళ్లినప్పుడు అందులో ఉన్న వ్యర్థాలతో తినేసిఉంటుందని కాలక్రమంలో అవన్ని పేరుకుపోయి ఇప్పుడిలా ప్రమాదం ఏర్పడి ఉంటుందని, ప్రజలు వాడిపడేసిన వస్తువులను అజాగ్రత్తగా పడేయాలన్నారు. శస్త్రచికత్సలో సిబ్బంది రాజు,రామకృష్ణ, సాగర్, రాజేష్ లు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నాణ్యమైన విద్య



**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి:** విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తామని కొండమల్లేపల్లిలో శ్రీ వెంకటేశ్వర జూనియర్ కాలేజీ బిల్డింగ్‌లో నూతనంగా ఏర్పాటు చేస్తున్న నల్లగొండ ఎస్‌పిఆర్ (సర్వేపల్లి రాధాకృష్ణన్ హైస్కూల్) అకాడమిక్ డైరెక్టర్ కే. వరప్రసాద్ మంగళవారం విలేకరుల సమావేశంలో అన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నల్గొండ ఎస్‌పిఆర్ మూడవ బ్రాంచ్‌ను ఈ విద్యా సంవత్సరంలో కొండమల్లేపల్లిలో నూతనంగా ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. 22 సంవత్సరాల అనుభవం ఉన్న ఫ్యాకల్టిచే బోధన, అంకిత భావంతో పనిచేసే యాజమాన్యంతో విద్యార్థులకు విద్యతో పాటు, ఒలంపియాడ్ బ్యాచ్‌లు, పటిష్టమైన విద్యా ప్రణాళికతో కాన్సెప్ట్ ఒరియంటెడ్ టీచింగ్ వలన అనేక మంది విద్యార్థులు ఐఐటి, ఎన్‌ఐటి, ఐఐఐటిలకు ఎంపికయ్యారని అన్నారు. పట్టణంలో ఒక విద్యా సంస్థ తమపైన నిరాధారణమైన ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. తమ ఎస్‌పిఆర్ స్కూల్‌కు 2025కు జులై 07వ తేదిన పర్మిషన్ వచ్చిందని అన్నారు.

## వస్తాకొండూరు గ్రామంలో ముందస్తు బడిబాట కార్యక్రమం



**ప్రజాపక్షం/గుండాల:** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం వస్తాకొండూరు గ్రామంలో మంగళవారం ముందస్తు బడి బాట కార్యక్రమాన్ని ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు జూలకంటి నర్సిరెడ్డి ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన గ్రామంలో తిరుగుతూ విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడి తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించడం ద్వారా కలిగే ప్రయోజనాలను వివరించారు. అదే విధంగా డ్రాప్ ఆవుట్ పిల్లలను కూడా పాఠశాలలకు వచ్చే విధంగా వారి తల్లిదండ్రులకు ప్రభుత్వ పాఠశాలలో ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలను అదే విధంగా మధ్యాహ్న భోజనం, పాఠ్య పుస్తకాలు, యూనిఫాంలు, నోట్ పుస్తకాలు, షూలు అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఉత్తమమైన ఉపాధ్యాయ బృందం ఆధ్వర్యంలో నాణ్యమైన విద్యను అందిస్తున్నామని తెలిపారు. ఈకార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు శ్రీనివాస్, అంగన్‌వాడీ టీచర్లు పద్మ, రమ, రాజమణి, విఓఎ సునీత, ఆశాలు రజిత, బిఎల్‌ఓ రాజు, వెంకన్న, రాజు, సోమనారి, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## సాదా సీదాగా సర్వ సభ్య సమావేశం



**ప్రజాపక్షం/గుండాల:** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండల కేంద్రంలోని మండల ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం సర్వ సభ్య సమావేశంలో మంగళవారం సాధా సీదాగా జరిగి ంది. సహకార సంఘం సి ఇఓ నాగయ్య అధ్యక్షతన జరిగిన ఈసమావేశానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన గుం డాల సర్పంచ్ ఐలయ్య మాట్లాడుతూ వ్యవసాయ సహాకార పరపతి సంఘంలో రైతులు తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లించి కొత్త రుణాలను పొందుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందించే రాయితీలను పొందాలని తెలిపారు. రుణాలు పొందిన ప్రతి ఒక్కరు సకాలం చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. సిపిఎం మండల కార్యదర్శి మద్దెపురం రాజు మాట్లాడుతూ పిఎసిఎస్ నామినేటెడ్ పోస్టులను భర్తీ చేయకుండా ప్రత్యక్ష పద్దతిలో ఎన్నికలను నిర్వహించాలని అన్నారు. బాల్‌రెడ్డి మాట్లాడుతూ సంస్థ అభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ డైరెక్టర్లు, బ్యాంక్ సిబ్బంది, హన్‌మంతు, సోమన్న, ప్రదీప్, రేణుక, రైతులు పాల్గొన్నారు.

# వరల్డ్ టీచర్స్ క్విజ్ 2026లో గెలిచిన ఉపాధ్యాయుడు

ధనుష్‌రెడ్డి

**ప్రజాపక్షం/కోదాడ :** బెంగుళూరు కేంద్రంగా నడుస్తున్న గ్రేకాప్స్ సంస్థ, టీచర్స్ ట్రైబ్ సంస్థలు ప్రపంచ వ్యాప్తంగా ఉపాధ్యాయులకు 6వ వరల్డ్ టీచర్స్ క్విజ్ 2026 పోటీలు నిర్వహించింది. ఈ పోటీలు మార్చి నెల 1వ తేదీ నుండి 28వ తేదీ వరకు ఆన్‌లైన్ వేదికగా వివిధ దశలలో నిర్వహించారు. ప్రపంచ వ్యాప్తంగా నిర్వహించిన ఈ వరల్డ్ టీచర్స్ క్విజ్ 2026 పోటీలో 11వేల మందికి పైగా ఉపాధ్యాయులు పాల్గొన్నారు. నాలుగు విడతల్లో పోటీలు నిర్వహించారు. అత్యుత్తమ ప్రతిభ చూపిన నలుగురు ఉపాధ్యాయులను ఫైనల్ పోటీలకు ఎంపికయ్యారు. వీరిలో ఉస్తాల ధనుష్‌రెడ్డి (తేజ విద్యాలయం కోదాడ(తెలంగాణ), సమ్రాట్ మొయిత్రా, ఉల్దంగ తులసి రాం హైస్కూల్, సాధనపూర్ (పశ్చిమబెంగాల్), దీప్తి వివేకానంద సెయింట్ కబీర్ పబ్లిక్ స్కూల్ (చండీగడ్), టిజి సుసాన్ అలెక్స్ , ఢిల్లీ పబ్లిక్ స్కూల్ (కువైట్) ఫైనల్ పోటీలకు ఐదు రౌండ్లుగా క్విజ్ మాస్టర్ రేష్మి పుటాడో నిర్వహించారు. తెలంగాణ రాష్ట్రం సూర్యాపేట జిల్లా కోదాడకు చెందిన తేజ విద్యాలయం సోషల్ ఉపాధ్యాయుడు కస్తాల ధనుష్‌రెడ్డి (500) మార్కులు సాధించి ప్రథమ స్థానంలో నిలిచి రూ.20 వేల రూపాయలను గెలుచుకోవడం జరిగింది. పశ్చిమ బెంగాల్ సాదన్పూర్‌కు చెందిన సమ్రాట్ మొయిత్రా, కువైట్ ఢిల్లీకి చెందిన ఉపాధ్యాయురాలు టిజి సుసాన్ అలెక్స్ సంయుక్తంగా 300మార్కులతో ద్వితీయ స్థానంలో నిలిచారు. తేజ విద్యాలయంకు చెందిన ధనుష్‌రెడ్డి మాట్లాడుతూ నాకు చిన్నప్పటి నుండి క్విజ్‌లంటే చాల ఇష్టమని, జాతీయ స్థాయిలో ఎన్నో క్విజ్ పోటీలలో పాల్గొని విజేతగా నిలిచానని, విద్యారంగం మీద మక్కువతో ఉపాధ్యాయ వృత్తిని ఎంచుకోవడం గర్వంగా ఉందని అన్నారు. తనతండ్రి సోమిరెడడ్డి ఎక్సైజ్ శాఖలో నిజామాబాద్ డిప్యూటి కమిషనర్‌గా పనిచేస్తున్నారు.

# రోడ్డు భద్రత నియమాలు పాటించి గమ్యాన్ని చేరుకోవాలి




**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి :** వాహనదారులు రోడ్డు భద్రత నియమాలు పాటించి సురక్షితంగా గమ్యాన్ని చేరుకోవాలని నల్గొండ జిల్లా ఎస్పి శరత్ చంద్రపవార్ మంగళవారం మండల పరిధిలోని చిన్నఅడిశర్లపల్లి గ్రామ సమీపాన ఉన్న ధన్వీ ఫంక్షన్ హాల్‌లో లారీ, ఆటో, కారు డ్రైవర్లకు ఏర్పాటు చేసిన సమావేశంలో డ్రైవర్లకు సూచించారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ మద్యం సేవించి నిర్లక్ష్యంగా డ్రైవర్లు వాహనాలను నడపకూడదని అన్నారు. డ్రైవర్లు కచ్చితంగా సీట్ బెల్ట్, హెల్మెట్ ధరించాలని అన్నారు. సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయకూడదని, ట్రిపుల్ రైడింగ్ నేరమని, మైనర్లు వాహనాలు నడిపినట్లయితే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనంతరం డ్రైవర్లకు కంటి పరీక్షలు చేపించి, కళ్ల జోడ్లు, హెల్మెట్‌లను ఉచితంగా అందజేశారు. రోడ్డు భద్రత నియమాలు పాటిస్తూ, వాహనాలు నడుపుతూ ప్రమాదాల నివారణకు కృషి చేస్తామని డ్రైవర్ల చేత ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో డిఎస్పి శ్రీనివాస్‌రావు, సిఐలు నవీన్‌కుమార్, బీసన్న, ఎస్‌ఐ అజ్మీరా రమేష్, డిటిఆర్‌బి రిటైర్డ్ సిఐ అంజయ్య, చిన్నఅడిశర్లపల్లి సర్పంచ్ పందుల వెంకటయ్యగౌడ్, డా. రసూల్, పోలీసు సిబ్బంది, వివిధ వాహనాల డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఏక మొత్తంలో పెన్షన్ బకాయిలు చెల్లించాలి : ఎస్.రామకృష్ణారెడ్డి



**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ :** రిటైర్డ్ అయిన ఉద్యోగులకు పెన్షన్ బకాయిలు ఏక మొత్తంగా వెంటనే చెల్లించాలని రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎస్ రామకృష్ణారెడ్డి,కే బిక్షపతి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 2024 నుండి ఫిబ్రవరి 2026 వరకు రిటైర్డ్ అయిన ఉద్యోగులకు పెన్షన్ బకాయిలు చెల్లించాలని కోరుతూ రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట నిరసన చేపట్టి అనంతరం కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈసందర్భంగా వారు మా ట్లాడుతూ రిటైర్డ్ అయిన ఉద్యోగులకు పెన్షన్ అందించకపోవడంతో దాదాపు 1,000 మందికి పైగా అనారోగ్యాలతో చా వు బతుకుల్లో కొట్టుమిట్టాడుతూ జీవిస్తున్నారని ఆవేదన వ్య క్తం చేశారు. బకాయిల చెల్లింపు కోసం పలుమార్లు రాష్ట్ర వ్యా ప్తంగా ధర్నాలు, నిరసనలు నిరాహార దీక్షలు చేపట్టి హైకోర్టు కు వెళ్లడం జరిగిందని దీంతో కోర్టు వెంటనే డబ్బులు చెల్లించాలని తీర్పు ఇచ్చినప్పటికీ ప్రభుత్వం ఏమాత్రం స్పందించ డం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో మార్చి 2024 నుండి ఫిబ్రవరి 2026 వరకు 24,678 మంది ఉద్యోగ ఉపాధ్యాయ నాలుగో తరగతి సిబ్బంది పదవి విరమణ పొంది ఉన్నారని ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి రిటైర్డ్ ఉద్యోగులకు రావాల్సిన పెండింగ్ బకాయిలను చెల్లించి ఆదుకోవాల ని కోరారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఉద్యోగులు వి.వెంకటేశ్వర్లు, వెంకటరమణారెడ్డి, కె.వెంకటేశ్వర్లు, పి.అంజయ్య, ఇంద్రసేనారెడ్డి, సదానందం, బాలయ్య, పాల్గొన్నారు.

# విద్యార్థులకు సామాజిక బాధ్యత అవసరం

మారం వెంకట రమణారెడ్డి




**ప్రజాపక్షం/నల్లగొండ (నార్కట్‌పల్లి):** సామాజిక స్పృహ కలిగిన యువత సమాజంలోని రుగ్మతలను రూపుమాపడంతో పాటు చైతన్యవంతమైన సమాజానికి ప్రత్యేకలుగా నిలుస్తారన్నారనీ ఎంజియు ఎన్‌ఎస్‌ఎస్ కోఆర్డినేటర్ డా.మారం వెంకట రమణారెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఆర్ట్స్ అండ్ సోషల్ సైన్స్ జాతీయ సేవా పథకం యూనిట్ 1 ఆధ్వర్యంలో ఎల్లారెడ్డిగూడెంలో ఏర్పాటు చేసిన వేసవికాలం ప్రత్యేక శిబిరం ప్రారంభోత్సవానికి ఎన్‌ఎస్‌ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ మారం వెంకట రమణారెడ్డి పాల్గొని మాట్లాడుతూ విద్యార్థులు సామాజిక బాధ్యతను కలిగి ఉండాలన్నారు. విద్యార్థులు విజ్ఞానం సంపాదించడంతోపాటు సామాజిక బాధ్యతను కలిగి ఉన్నప్పుడే దేశం అభివృద్ధి పదంలో నడుస్తుందన్నారు. సామాజిక స్పృహ కలిగిన యువత సమాజంలోని రుగ్మతలను రూపుమాపడంతో పాటు చైతన్యవంతమైన సమాజానికి ప్రత్యేకలుగా నిలుస్తారన్నారు. ఈ కార్యక్రమానికి ఆర్ట్స్ కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ డాక్టర్ అరుణప్రియ అధ్యక్షత వహించగా ఎల్లారెడ్డిగూడెం ప్రభుత్వ పాఠశాల హెడ్మాస్టర్ హిమజా, హిస్టరీ అండ్ టూరిజం అర్జంట్ ప్రొఫసర్ డాక్టర్ విజయబాబు, జాతీయ సేవా పథకం ప్రోగ్రామ్ ఆఫీసర్స్ డాక్టర్ మహమ్మద్ షరీఫ్, డాక్టర్ మ్యాథరి ఆనంద్, ఇతర అధ్యాపకులు డాక్టర్ అనిత కుమారి, డాక్టర్ రామకృష్ణ,డాక్టర్ సత్యనారాయణ. ఆర్ట్స్ కళాశాల యూనిట్ వన్ విద్యార్థులు పాల్గొన్నారు.

## కె.జి.బి.వి విద్యార్థినిలకు హెల్త్ చెకప్ నిర్వహణ



**ప్రజాపక్షం/గుండాల:** ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 కార్యక్రమంలో భాగంగా మంగళవారం యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండల కేంద్రంలోని స్థానిక కె.జి.బి.వి పాఠశాలలో విద్యార్థినిలకు ఆర్‌బిఎస్‌కే రామన్నపేట హెల్త్ టీం ఆధ్వర్యంలో హెల్త్ చెకప్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థినిలకు కంటి పరీక్షలు, డెంటర్ పరీక్షలు నిర్వహించి విద్యార్థినిలకు సిపిఆర్‌పై డాక్టర్లు అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో డిఎంహెచ్ఒ డా. మనోహర్, డా. రామకృష్ణ, డా. గాంధీ జెనిక్, డా. స్వాతిబాయి, డా. దివ్య, డా. గిరిజ, ప్రిన్సిపాల్ విజయలక్ష్మి , ఉపాధ్యాయులు, విద్యార్థినిలు పాల్గొన్నారు.

## ఈద్గా కమిటీ అధ్యక్షులుగా సలాం

**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి :** కొండమల్లేపల్లి ఈద్గా కమిటి నూతన అధ్యక్షులుగా ఎం.ఎ. సలాంను మత పెద్దలు అల్ హాజ్ సయ్యద్ నూరోద్దిన్, నజీర్ మౌలానా, డా. అహ్మద్ షరీఫ్‌ల ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా మోహినోద్దిన్, సెక్రటరీగా శుకూర్, జాయింట్ సెక్రటరీగా రఫీ, కోశాధికారిగా సాదిక్ అలీ, సలహాదారులుగా మౌలానా, కమిటి సభ్యులుగా ఆరీఫ్, ముజీబ్, ఖాదర్ అలీ, అల్తాఫ్, సయ్యద్, ఖలీం, జమాల్, రషీద్, మెహరాజ్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## సామూహిక జన్మదినం



**ప్రజాపక్షం/కోదాడ :** కోదాడ పట్టణంలోని పెన్షనర్స్ భవనంలో మార్చి నెలలో జరుపుకునే విశ్రాంత ఉద్యోగుల జన్మదిన వేడుకలను మంగళవారం కోదాడ యూనిట్ అధ్యక్షులు వేనేపల్లి శ్రీనివాసరావు అధ్యక్షతన సామూహికంగా కేక్ కట్ చేసి ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు రావెళ్ల సీతరామయ్య జన్మదినం జరుపుకునే వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పెన్షనర్లు ఆనందంగా సంతోషంగా ఉంటేనే అరోగ్యానికి మంచిదని, వృద్ధాప్యంలో సమస్యలకు దూరంగా ఉంటూ సంతోషంగా గడపాలన్నారు. కొత్తగా రిటైరైన ఉద్యోగస్తులను తమ సంఘంలో చేరి సంఘ అభివృద్ధికి భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో కోదాడ యూనిట్ పెన్షనర్లు పందిరి రఘువరప్రసాద్, విద్యాసాగర్‌రావు, బొల్లు రాంబాబు, విద్యాసాగర్‌రావు, వరకాల జానయ్య, హజీనాయక్, జగన్‌మోహన్‌రావు, భూపాల్‌రెడ్డి, ఎస్‌దాని, బాలేమియా, బిక్షం, నీరజ, బ్రమరాంబ, తిరుపతమ్మ, శోభరాణి పాల్గొన్నారు.

## స్నేహితునికి అండగా నిలిచిన స్నేహితులు



**ప్రజాపక్షం/గరిడేపల్లి :** తోటి స్నేహితుడి కుటుంబానికి ఆర్థికసాయం అందించి అండగానిలిచిన తోటి స్నేహితులు. గరిడేపల్లి మండల కేంద్రానికి చెందిన తోటి స్నేహితుడు పిట్టల శ్రీను ఇటీవల కాలంలో అనారోగ్యంతో మృతి చెందడంతో ఆపదలో ఉన్న వారి కుటుంబానికి నాటి స్నేహితులు అండగా నిలిచారు. తనతో 1998–99 గరిడేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి బ్యాచ్‌కు చెందిన పిట్టల శ్రీను స్నేహితులు కలిసి రూ. 24వేల రూపాయలను సేకరించి మంగళవారం మృతుని భార్యకు అందజేశారు. ఆర్థికసాయం చేసిన వారిలో మండల టిడిపి అధ్యక్షులు కీసరి నాగయ్య, వెంకటేశ్వర్లు, సోమయ్య, పెద్ద రాంబాబు, కవిత, సుజాత పాల్గొన్నారు.

## శ్రీనిధి వడ్డీ లేని రుణాలు ఇవ్వాలి



**ప్రజాపక్షం/నకిరేకల్ :** మహిళా సంఘాలకు శ్రీనిధి ద్వారా వడ్డీ లేని రుణాలు వెంటనే అందించాలని ఐద్వా జిల్లా ఉపాధ్యక్షురాలు చెన్నబోయిన నాగమణి డిమాండ్ చేశారు. మంగళవారం నకిరేకల్ పట్టణంలోని చిమలగడ్డలోని 5,6వ వార్డులో ఐద్వా సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతు మహిళలను లక్షాధికారులుగా చేస్తామని చెప్పి హామీలు అమలు చేయకపోవడంశోచనీయమన్నారు.ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా కమిటీ సభ్యురాలు బహురోజు ఇం దిరా, నాయకురాలు పద్మకళ్యాణి, తాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాసేవకు అంకితం కావాలి



**ప్రజాపక్షం/నలగొండ టౌన్ :** ఉద్యోగులు పదవీ విరమణ అనంతరం సమాజ సేవకు అంకితం కావాలని ఎన్‌జి కళాశాల ప్రిన్సిపాల్ డా. సముద్రాల ఉపేందర్ అన్నారు. పట్టణంలోని నాగార్జున ప్రభుత్వ కళాశాలలో రసాయనశాస్త్ర విభాగంలో అధ్యాపకుడిగా పని చేస్తోన్న డాక్టర్ బొలిశెట్టి వెంకటేశ్వర్లు మంగళవారం పదవీ విరమణ పొందారు. ఈ సందర్భంగా కళాశాల స్టాఫ్ క్లబ్ ఆధ్వర్యంలో వెంకటేశ్వర్లును ఘనంగా సత్కరించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సముద్రాల ఉపేందర్ మాట్లాడుతూ పదవీ విరమణ అనంతరం ఉద్యోగులు సమాజ సేవకు అంకితం కావాలని సుదీర్ఘ కాలం విద్యార్థుల జీవితాలను తీర్చిదిద్దిన వెంకటేశ్వర్లు ఇక ముందు కూడా విద్యార్థులకు మార్గదర్శనం చేయాలని సూచించారు. పదవీ విరమణ పొందిన వెంకటేశ్వర్లు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ఉపాధ్యాయులు అంకతి అప్పయ్య, అకాడమిక్ కోఆర్డినేటర్ బత్తిని నాగరాజు, వైస్ ప్రిన్సిపాల్ ప్రొఫసర్ శ్రీనివాసులు పాల్గొన్నారు.

# మైనర్లు వాహనాలు నడిపితే కేసులు నమోదు



**ప్రజాపక్షం/నలగొండ టౌన్ :** మైనర్లు వాహనాలు నడిపితే మైనర్లతోపాటు వాహనాల యజమాన్యాలపైన కేసు నమోదు చేయడం జరుగుతుందని రూరల్ ఎస్ఐ సైదబాబు పేర్కొన్నారు. నల్లగొం డ రూరల్ పరిధిలోని చర్లపల్లి లో ఐదుగురు మైనర్లు అధిక శబ్దాలు చేసే హెవీ సైలెన్సర్ల తో వాహనాలు నడపుతూ మంగళవారం రూరల్ పోలీసులకు పట్టుబడ్డారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇతరులకు ఇబ్బంది కలిగించే విధంగా మైనర్లు అధిక శబ్దాలు చేసే "హెవీ సైలెన్సర్ల"తో వాహనాలు నడపుతున్నారని మైనర్లతో పాటు వారి వాహన యజమానులపై కూడా కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. నిబంధనలను ఉల్లంఘించి వాహనాలు నడుపుతున్న వారికి కౌన్సిలింగ్ నిర్వహించి, వాహనాలను సీజ్ చేశామని స్పష్టం చేశారు. మైనర్ల చేతికి వాహనాలు ఇస్తే వాహనాలను సీజ్ చేయడంతో పాటు కేసును నమోదు చేయడం జరుగుతుందని హెచ్చరించారు.

# వ్యాపారంలో ఎదుగుదల ఓర్వలేకనే నాపై ఆరోపణలు

చీదెళ్ల గోపినాధ్

**ప్రజాపక్షం/మిర్యాలగూడ :** వ్యాపారంలో తన ఎదుగుదలను చూసి కొందరు వ్యక్తులు తనపై అనవసరమైన ఆరోపణలు చేస్తున్నారని ఆదిత్య రైస్, రైస్ ఇండస్ట్రీస్ నిర్వాహకుడు చీదెళ్ల గోపినాధ్ తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ తాను ఆదిత్య రైస్ ఇండస్ట్రీస్ ఎంటర్‌ప్రైజెస్ పేరుతో బియ్యం బ్రాండ్లు రిజిస్ట్రేషన్ చేయించుకోని ప్రభుత్వ నిబంధనల మేరకు వ్యాపారం చేస్తున్నానని ఎక్కడ ఎలాంటి అక్రమాలకు పాల్పడలేదన్నారు. తాను జిఆర్‌సి ఒరిజినల్ 2016 పేరుతో సొంత బ్రాండ్ ట్రేడ్ మార్క్ లైసెన్స్, ఎఫ్ఎస్ఎస్ఏఐ లైసెన్స్ కలిగి ఉన్నానని, దీని పేరుతోనే బస్తాలు ముద్రించి బియ్యం వ్యాపారం చేస్తున్నానని అన్నారు. ఇక్కడ వ్యాపారుల నుంచి బియ్యం కొనుగోలు చేసి మంచి బ్రాండ్ రకం వివిధ రాష్ట్రాలకు పంపుతున్నానని అన్నారు. జిటిఎస్ వారి బస్తాలకు, నా బ్రాండ్ బస్తాలకు చాలా తేడాలు ఉన్నాయన్నారు. వారు చేసే ఆరోపణలు అవాస్తవమని న్యాయపరంగా పోరాడుతానని అన్నారు. 30 ఏండ్లుగా బియ్యం వ్యాపారం చేసుకుంటూ అంచెలంచెలుగా కష్టపడి ఎదుగుతున్న తనపై ఆరోపణలు చేయడం సరికాదన్నారు. తనపై ఆరోపణలు చేసే వారిపై చట్టపరంగా న్యాయపరంగా చర్యలు తీసుకుంటానన్నారు.

# ప్రజాస్వామ్య పోరాటాలను అణచివేయడం నిలిపివేయాలి

**ప్రజాపక్షం/నకిరేకల్ :** ఆశా కార్యకర్తల అక్రమ అరెస్టులను నిరసిస్తూ, వారి న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ నకిరేకల్‌లో బీఆర్‌టీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సిలివేరు ప్రభాకర్ ఆధ్వర్యంలో మంగళవారం నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడానికి ముందు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ఆశా వర్కర్లను మోసం చేస్తోందని విమర్శించారు. హైదరాబాద్‌లోని ఇందిరా పార్క్ వద్ద శాంతియుతంగా ధర్నా చేయడానికి అనుమతి ఇచ్చి, తర్వాత నాయకులు, ఆశా కార్యకర్తలను అరెస్టు చేయడం ప్రభుత్వ దౌర్జన్యానికి నిదర్శనమని అన్నారు. ఇది ప్రజాస్వామ్యాన్ని అణగదొక్కే చర్యగా అభివర్ణించారు. నకిరేకల్ పీహెచ్‌సీ వద్ద బిఆర్‌టియు అనుబంధ ఆశా వర్కర్లు నల్ల బ్యాడ్జీలు ధరించి ధర్నా చేపట్టి, అనంతరం మెయిన్ సెంటర్‌లో నిరసన



ర్యాలీ నిర్వహించారు. ఆశా కార్యకర్తలకు రూ.18వేలు ఫిక్స్ వేతనం వెంటనే అమలు చేయాలని, ప్రజాస్వామ్య పోరాటాలను అణచివేయడం నిలిపివేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించకపోతే ఉద్యమం మరింత ఉధృతమవుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సింగం రేణుకతో పాటు ఎస్‌కే సుల్తానా, కొండ అనసూర్య, హైమావతి, నీలావతి, స్వప్న, సుజాత, ఇందిర, లలిత, రేణుక, విజయలక్ష్మి, నాగమణి, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజానాట్యమండలి 8వ మహాసభలను జయప్రదం చేయాలి



**ప్రజాపక్షం/నకిరేకల్:** ఈనెల 6,7 తేదీలలో నల్లగొండ పట్టణంలోని టిఎస్‌యుటిఎఫ్ జిల్లా కార్యాలయంలో నిర్వహించనున్న ప్రజానాట్యమండలి నల్లగొండ జిల్లా 8వ మహాసభలను జయప్రదం చేయాలని ఆసంఘం జిల్లా కార్యదర్శి కుమ్మరి శంకర్ కోరారు. మంగళవారం నకిరేకల్ మండలంలోని ఓగోడు, వల్లవాపురం, పాలెం, నోముల గ్రామాల్లో మహాసభల కరపత్రాలను విడుదల చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజానాట్యమండలి దశాబ్దాలుగా కళ కోసం కాదు,కళ ప్రగతి కోసం అనే నినాదంతో వీధి నాటకాన్ని పోరాట ఆయుధంగా మలుచుకొని ప్రజల్లో చైతన్యం కలిగిస్తోందన్నారు. సామాజిక మార్పు,ప్రజా సమస్యల పరిష్కారానికి సాంస్కృతిక ఉద్యమం కీలకమని తెలిపారు. ప్రపంచీకరణ ప్రభావంతో గ్రామీణ జానపద కళలు నిర్వీర్యం అవుతున్న నేపథ్యంలో వాటి పరిరక్షణకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో చిట్టిపాక విజయేందర్,దామర్ల సైదులు, వెంకన్న,కీర్తన, బిక్షం, చిరుమర్తి లక్ష్మి, కోనేటి స్వరాజ్యం, మరుసు సుక్కమ్మ, మాచర్ల యశోద, చెనగోని శీను తదితరులు పాల్గొన్నారు.

## చందుపట్లకు చేరుకున్న రెండూర్ల రాముడు

**ప్రజాపక్షం/నకిరేకల్ :** మండలంలోని చందుపట్ల, కేతేపల్లి మండలం బండపాలెం గ్రామాల ప్రజల ఆరాధ్య దైవమైన రెండూర్ల రాముడు మంగళవారం తిరిగి చందుపట్ల గ్రామానికి చేరుకున్నారు. శ్రీరామనవమి వేడుకల సందర్భంగా గత వారం రోజులుగా బండపాలెం గుట్టపై కొనసాగిన బ్రహ్మోత్సవాలు ముగియడంతో, స్వామివారిని అత్యంత వైభవంగా పల్లకిలో తీసుకువచ్చారు.

**...పల్లకి సేవ కోలాటాల కోలాహలం**

గ్రామ వీధుల గుండా సాగిన ఈ ఊరేగింపులో భక్తుల కోలాట ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఆచారం ప్రకారం బెస్త బోయిలు స్వామివారిని పల్లకిలో మోస్తూ ఊరేగింపుగా ఆలయానికి చేర్చారు. జై శ్రీరామ్ నినాదాలతో చందుపట్ల పురవీధులు మారుమోగాయి. ఈ కార్యక్రమంలో చందుపట్ల, బండపాలెం ఆలయాల చైర్మన్లు మేడవరపు కిషన్ రావు, మారం మీనా రెడ్డి, సర్పంచ్ దిగోజు లతా వెంకటాచారి, రంగారెడ్డి, గోనే నర్సింహారావు, రాములు, కొమ్ము వెంకటేశం, యాదయ్య, మంగినేపల్లి వెంకటయ్య, గంగుల వీరయ్యలు ఉన్నారు.



## బిసి గురుకుల పాఠశాలలో జరిగిన సంఘటనపై విచారణ జరిపించాలి

**ప్రజాపక్షం/మిర్యాలగూడ:** మిర్యాలగూడ మండలంలోని శ్రీనివాస్‌నగర్‌లో నిర్వహిస్తున్న దామరచర్ల మండల బిసి బాలికల గురుకుల పాఠశాలలో రెండవసారి భోజనం పెట్టాలని అడిగినందుకు విద్యార్థినిల పట్ల వ్యవహరించిన సంఘటనపై పూర్తిస్థాయి విచారణ జరిపించాలని బిసి జెఎసి రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగంగౌడ్ మహాత్మ జ్యోతిబాపూలే గురుకులాల కార్యదర్శి సైదులుకు విజ్ఞప్తి చేశారు. మంగళవారం ఆయన స్థానికంగా మాట్లాడుతూ 8,9వ తరగతులకు చెందిన విద్యార్దినిలు రెండవసారి భోజనం పెట్టాలని అడిగితే వారిని అవమానకరంగా తిట్టడమే కాకుండా గంటసేపు మోకాళ్లపై నిలబెట్టినట్లు ఆరోపణలు వస్తున్న నేపథ్యంలో దీనిని విచారించాలని, భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు జరగకుండా చూడాల్సిన బాధ్యత విద్యాశాఖ అధికారులదేనన్నారు.

## ఉపాధ్యాయ జీవితం ఆదర్శప్రాయం



**ప్రజాపక్షం/చింతపల్లి :** పదవికి మాత్రమే విరమణ అని ఉత్సాహానికి కాదని ఘడియగౌరారం గ్రామ సర్పంచ్ ఉజ్జిని హేమలత నరేందర్‌రావు అన్నారు. మండల పరిధిలో ఘడియగౌరారం గ్రామ ప్రాథమిక పాఠశాలలో ప్రధానొపాధ్యాయురాలిగా విధులు నిర్వహించిన కర్నాటి పద్మసత్యనారాయణ మంగళవారం పదవీ విరమణ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ హేమలత నరేందర్‌రావు మాట్లాడుతూ పద్మ పదవీవిరమణ కొత్త ప్రయాణం మరింత ఆనందంగా ఉండాలని ఆకాంక్షించారు. ఉపాధ్యాయురాలిగా సుదీర్ఘ ప్రయాణం సాగించి ఎందరికో ఆదర్శప్రాయంగా నిలిచిన ఆమె సేవలు అభినందనీయం అన్నారు. ఈ ఆకర్యక్రమంలో ఎంఇఓ అంజయ్య, ఉపసర్పంచ్ ఆదిరాల కృష్ణయ్య, మమత, ముత్యాలు, జంగయ్య, సుమలత, ఉపాధ్యాయులు, కోట్ల యాదగిరి, అరుణ జ్యోతి, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## మైనర్లు వాహనాలు నడిపితే కేసులు నమోదు చేస్తాం



**ప్రజాపక్షం/మునుగోడు :** మైనర్లు ద్విచక్ర వాహనాలు నడిపితే చట్టపరమైన చర్యలు తప్పవని ఎఎస్ఐ వెంకటేశ్వర్లు హెచ్చరించారు.మంగళవారం మండల కేంద్రంలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మైనర్లకు రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మైనర్ పిల్లలకు ద్విచక్ర వాహనాలు ఇవ్వడం చట్టవిరుద్ధమని, అలా చేసిన తల్లిదండ్రులపై కూడా కేసులు నమోదు చేస్తామని స్పష్టం చేశారు. ప్రతి వాహనదారుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి వాహనం నడపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది గోవిందరాజు, నరసింహ, రాము తదితరులు పాల్గొన్నారు.

## చలివేంద్రం ప్రారంభం

**ప్రజాపక్షం/నకిరేకల్ :** లయన్స్ క్లబ్ ఆఫ్ కట్టంగూర్ కింగ్స్ ఆధ్వర్యంలో మంగళవారం లయన్స్ క్లబ్ సభ్యుడు జెల్లా అశోక్ అమ్మమ్మ వాలుగొండ సత్తమ్మ జ్ఞాపకార్థం చలివేంద్రం ఏర్పాటు చేశారు. ఈకార్యక్రమాన్ని క్లబ్ కోఆర్డినేటర్ రెడ్డిపల్లి సాగర్ ప్రారంభించి మాట్లాడారు చలివేంద్రాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఈకార్యక్రమంలో క్లబ్ ప్రధాన కార్యదర్శి గుడిపాటి శివప్రసాద్, ట్రెజరర్ పోగుల రాములు, ఉపాధ్యక్షులు కల్లూరు వెంకటేశ్వర్లు, బొడ్డుపల్లి వెంకన్న, ఆకుల సోమేశ్వర్, రాపోలు వెంకటేశ్వర్లు, మల్లికార్జున్, మురళి, శ్రీను, తదితరులు ఉన్నారు.

## జిల్లా కమిటీ మెంబర్‌గా ధనావత్ భాస్కర్ నాయక్



**ప్రజాపక్షం/త్రిపురారం:** మండలంలోని వస్త్ర తండ గ్రామానికి చెందిన ధనావత్ భాస్కర్ నాయక్ ను జిల్లా లెవెల్ మానిటరింగ్ కమిటీ మెంబర్ గా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా మండల కేం( దంలోని విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రకటించిన లెవెల్ మానిటరింగ్ కమిటీ మెంబర్ గా అవకాశం కల్పించినందుకు కుందూరు జానారెడ్డి ఎమ్మెల్యే జైవిర్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.కాగా ధనావత్ భాస్కర్ నాయక్ కాంగ్రెస్ పార్టీ అధికారంలో లేనప్పుడు నుంచి కూడా మాజీ మంత్రి,సీపీఎల్‌పీ నేత కుందూరు జానారెడ్డి కుటుంబానికి విధేయుడుగా ఉంటున్నాడని గుర్తించి భాస్కర్ నాయక్ ను లెవెల్ మానిటరింగ్ కమిటీ మెంబర్‌గా అవకాశం కల్పించడం పట్ల గిరిజనులుసైతం ఆనందం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో గోపగానిమాధవి,శ్రీనివాస్ రెడ్డి,జానయ్య,నర్సిరెడ్డి,అనంతరెడ్డి,అమరేందర్ రెడ్డి,డ్రిప్ వెంకట్ రెడ్డి, రంగారెడ్డి,నరోత్తం రెడ్డి,వీరయ్య,బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## శాస్త్రవేత్తల సూచనలతో అధిక దిగుబడులు



**ప్రజాపక్షం/త్రిపురారం:** వ్యవసాయ పంటల సాగులో శాస్త్రవేత్తల సలహాలు సూచనలు పాటించడం పట్ల రైతులు అధిక దిగుబడులు పొంది ఆర్థిక అభివృద్ధి సాధించవచ్చని కంప సాగర్ కృషి విజ్ఞాన కేంద్రం కోఆర్డినేటర్ డాక్టర్ చంద్రశేఖర్ అన్నారు.మంగళవారం మండలంలోని కృషిజ్ఞాన కేంద్రం కంప సాగర్‌లో రైతు కిసాన్ మేల ప్రదర్శన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా డాక్టర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ రైతులు యాంత్రికరణ పైదృష్టి సాధించాలని నానో యూరియా డిఏపిలను పంటల సాగులో వినియోగించుకోవాలని అన్నారు.మెట్ట ప్రాంతాల్లో రైతులు ఆయిల్ ఫామ్ సాగు చేసుకోవాలన్నారు.ఆయిల్ ఫామ్ చేసే రైతులకు ప్రభుత్వం నుంచి ప్రోత్సాహకం సైతం ఉంటుందని అన్నారు.రైతులు వరితో పాటు పత్తిపంటకు సైతం అధికంగా సాగు చేస్తున్నందుకు శాస్త్రీయ పద్ధతులైన అధిక సాంద్రత పత్తి సాగు పద్ధతి చేపట్టడం వల్ల సాధారణ పత్తి కంటే అధిక సాంద్రత పత్తి సాగు వల్ల దిగుబడులు పెరుగుతాయని అన్నారు.అనంతరం రైతులు కేవీకేలు ప్రదర్శించిన స్టాళ్లను పరిశీలించారు.ఈకార్యక్రమంలో డాక్టర్ లింగయ్య,గడ్డిపల్లి కృషి విజ్ఞాన కేంద్రం కోఆర్డినేటర్ నరేష్,ప్రసాద్,రాములమ్మ,రిషిత,హిమబిందు తదితర రైతులు పాల్గొన్నారు.

## ఆశా కార్యకర్తల నిరసన

**ప్రజాపక్షం/తుంగతుర్తి :** ఆశా కార్యకర్తలకు ఉద్యోగ భద్రత కల్పించాలని, ఉచిత వైద్యం, నెలకు రూ.18వేల జీతం ప్రభుత్వం ప్రకటించాలని కోరుతూ మంగళవారం మండల కేంద్రంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా నాయకురాలు జయమ్మ మాట్లాడుతూ గడిచిన రెండు సంవత్సరాలుగా ఆశా కార్యకర్తలు జీతాలు పెంచాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని కోరుతూ, నిరసన ప్రదక్షిణ చేపట్టినప్పటికి నేటి వరకు కూడా ప్రభుత్వం సమస్యలను పరిష్కరించకపోవడం దారణమన్నారు. తక్షణమే సిఎం రేవంత్ రెడ్డి పెద్దమనస్సుతో స్పందించి ఆశా కార్యకర్తల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. జిల్లా, మండల స్థాయి, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను త్వరగా పూర్తి చేయాలి

**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ :** సూర్యాపేట పట్టణంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను త్వరగా పూర్తి చేయాలని, పనిలో నిర్లక్ష్యవైఖరి అవలంభిస్తున్న కాంట్రాక్టర్‌పై వెంటనే చర్యలు తీసుకోవాలని సిపిఎం (ఎంఎల్ మాస్‌లైన్) సూర్యాపేట జిల్లా కార్యదర్శి కామ్రేడ్ కొత్తపల్లి శివకుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనిని త్వరగా పూర్తి చేయాలని కోరుతూ మంగళవారం సిపిఐ ఎంఎల్ మాస్‌లైన్ ఆధ్వర్యంలో సూర్యాపేట మున్సిపల్ కార్యాలయంలో కమీషనర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరు నెలల్లో పూర్తి చేయాల్సిన పనులను పూర్తి చేయకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారని విమర్శించారు. ఈ విషయమై మున్సిపల్ కమీషనర్, చైర్‌పర్సన్ జోక్యం చేసుకొని అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనితీరును



మెరుగుపరిచి ప్రజల ఇబ్బందులను తొలగించాలని కోరారు. లేని యెడల పార్టీ ఆధ్వర్యంలో పెద్దఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎర్ర అఖిల్ కుమార్, పేర్ల నాగయ్య, గోగుల వీరబాబు, మారసాని చంద్రకళ, మోటకట్ల జయమ్మ, శేషగిరి పాల్గొన్నారు.

## సకల దేవతల నిలయం గోమాతలోనే



**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ :** హిందూ ధర్మంలో సకల దేవతలు గోమాతలోనే కొలువై ఉన్నట్లు పురాణాలు చెబుతున్నాయని శ్రీవాసవి సేవా సమితి సూర్యాపేట జిల్లా అధ్యక్షులు బచ్చు పురుషోత్తం అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని షిర్డి సాయిబాబా దేవాలయంలో గల గోశాలలో ఆధ్యాత్మిక సేవకులు, శ్రీ వాసవి సేవాసమితి సభ్యులు ఓరుగంటి సోమన్న 89వ జన్మదినం సందర్భంగా గోపూజ నిర్వహించి, గోవులకు గోగ్రాసం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓరుగంటి సోమన్న పట్టణంలో ఆధ్యాత్మిక సేవా కార్యక్రమాలకు తనవంతుగా సహాయం చేస్తూ అందరికి ఆదర్శంగా నిలుస్తున్నారని తెలిపారు. అంతకుముందు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వాణిజ్య భవన్ సెంటర్ వద్ద ప్రజలకు అల్పాహారం పంపిణీ చేశారు. శ్రీవేణుగోపాల స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి గోష్టి భక్తులకు అన్నప్రసాదం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సేవాసమితి సభ్యులు దేవరశెట్టి నాగరాజు, సోమ ప్రవీణ్ కుమార్, పోతుగంటి వెంకటేశ్వర్లు, రాచకొండ శ్రీనివాస్, బెలిదే శ్రీనివాస్, బిక్కుమల్ల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## చట్టాలపై విద్యార్థులకు అవగాహన అవసరం

**ప్రజాపక్షం/నూతనకల్ :** చట్టాలపై విద్యార్థులకు అవగాహన కలిగి ఉండాలని ఎస్‌ఐ నాగరాజు అన్నారు. మంగళవారం నూతనకల్ జడ్‌పిహెచ్‌ఎస్ 9వ తరగతి విద్యార్థులకు పాఠ్యాంశాలలో ఉన్నటువంటి పోలీస్, చట్టాల గురించి పోలీస్ స్టేషన్‌లో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీసు స్టేషన్‌కు వచ్చినప్పుడు పిటిషన్ ఎలా ఇవ్వాలి, ఎఫ్‌ఐఆర్ ఎలా చేస్తారు, ఎంక్వయిరీ ఎలా చేస్తారు, కోర్టుకు సరేండర్ ఏవిధంగా చేస్తారో వివరించారు. విద్యార్థినీలకు గుడ్‌టచ్, బ్యాడ్ టచ్, ర్యాగింగ్, ఈవ్ టీజింగ్, ఫోక్సో చట్టంపై అవగాహన కల్పించారు. మాదకద్రవ్యాల వినియోగం వలన కలిగే అనర్థాలు, సైబర్ నేరాలు, ఆన్‌లైన్ గేమింగ్‌లపై విద్యార్థులు అడిగిన ప్రశ్నలకు వివరణ ఇచ్చారు. అమ్మాయిలకు భవిష్యత్తులో ఎదురయ్యే సమస్యల



గురించి ఎలా బయటపడాలో ఉదాహరణలతో వివరించారు. ఈ కార్యక్రమంలో హెడ్‌కానిస్టేబుల్ ఎండి సమ్మద్, పద్మం మల్లయ్య, పులుసు శ్రీనివాస్, యాస రాంకుమార్‌రెడ్డి, నాగిరెడ్డి ఉమేష్ రెడ్డి, ముంతాజ్ భాను, మాధవరాణి, ఝాన్సీ, మహిళా కానిస్టేబుల్స్ త్రివేణి, కార్తీక, సిబ్బంది బానోతు మల్సూర్ పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలి



వాతావరణంలో మార్పులతో ఆందోళనలో రైతులు

రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బొల్లు ప్రసాద్

**ప్రజాపక్షం/కోదాడ:** ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఉపాధ్యక్షులు బొల్లు ప్రసాద్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం పట్టణంలోని తమ్మర లో ఆయన రబి సిజన్‌లో ధాన్యం పండించి ఆరోబోసుకున్న రైతుల ధాన్యాన్ని పరిశీలించి మాట్లాడారు. వరి పం కోతలు ప్రారంభమై పది రోజులు గడుస్తున్నా నేటి వరకు అధికారులు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకుండా ఇబ్బందులకు గురిచేయడం సరికాదన్నారు. వర్షాలు వాతావరణం అనుకూలంగా లేనందునరైతులు ఇబ్బందులు పడకుండా అత్యవసరంగా ధాన్యాన్ని కొనుగోలు చేసి వెంటనే మిల్లులోకి తరలించాలన్నారు. అదే విధంగా కొనుగోలు కేంద్రాల వద్ద టార్పాలిన్ పట్టాలను అందుబాటులో ఉంచడంతో పాటు సెంటర్లలో మౌళిక సదుపాయలు కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో వారి వెంటరైతులు వీరేపల్లి కృష్ణమూర్తి, కనగాల రవి, వెంకటేశ్వర్లు, సైదులు, రైతులు, కూలీలు పాల్గొన్నారు.

## సిసి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన

**ప్రజాపక్షం/కోదాడ రూరల్ :** మండలంలోని గుడిబండ గ్రామంలో 9వ వార్డులో సిసి రోడ్డు నిర్మాణానికి గ్రామ సర్పంచ్ మందుల నాగయ్య మంగళవారం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుమాటి వరప్రసాద్‌రెడ్డి, నాయకులు ఇర్ల నరసింహారెడ్డి, ఇర్ల జయసింహారెడ్డి, ధార అఖిల ప్రేమ్‌చందు, కుక్కడపు సైదులు, శ్రీను, నర్సయ్య, పవన్‌కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.



## ఎండిన పొలాలకు సాగునీరు అందించాలి



**ప్రజాపక్షం/మునుగోడు:** ఎండిన పంట పొ లాలకు సాగునీరు అందించాలని మండలంలోని సింగారం గ్రామ రైతులు మంగళవారం ప్లాకార్డులతో నిరసన చేపట్టి,బ్రాహ్మణవెల్లంల ఉదయ సముద్రం ప్రాజెక్టు ద్వారా సాగునీరు విడుదల చేయాలని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ మండలానికి సమీపంలోనే ఉన్న బ్రాహ్మణవెల్లంల ప్రాజెక్టు నుంచి సాగు నీరు అందించకపోవడం పాలకుల నిర్లక్ష్యానికి నిదర్శనమని మండిపడ్డారు.రైతే దేశానికి వెన్నుముక అని రాజకీయ నాయకులు ప్రసంగాల్లో చెప్పినా ,రైతుల అసలు సమస్యలను పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు . ఉదయ సముద్రం ప్రాజెక్టు ద్వారా సాగు నీరు అందిస్తే ఈ ప్రాంతం మొత్తం సస్యశ్యామలంగా మారి, రైతులు ఆర్థికంగా బలపడతారని వారు పేర్కొన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వెంటనే నీటిని విడుదల చేయాలని డిమాండ్ చేశారు.రైతులు రావుల మల్లేష్, జినకుంట్ల నరసింహ,పాలకూరి అంజయ్య,సోమగోని శ్రీను,గుర్రాల నగేష్, ఉప్పునూతల లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

## పిల్లలను ప్రభుత్వ పాఠశాలలకే పంపాలి

చెరుకుపల్లిలో ముందస్తు బడి బాట




**ప్రజాపక్షం/డిండి:** ప్రభుత్వ పాఠశాలలోనే పిల్లలను చేర్పించాలని గెజిటెడ్ హెడ్ మాస్టర్ గోప్యానాయక్ అన్నారు. మంగళవారం చెరుకుపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో ముందస్తూ బడి బాట కార్యక్రమం నిర్వహించారు. 1వ వార్డు సభ్యురాలు ముడి కాశమ్మ, స్థానిక గెజిటెడ్ హెడ్మాస్టర్ ఇస్లావత్ గోప్యనాయక్ ఉపాధ్యాయుల బృందం తో కలిసి గ్రామంలో ఇంటింటికి తిరిగి అవగాహన కల్పించారు. ప్రభుత్వ పాఠశాలలే విద్యార్థులకు శ్రీరామరక్ష అని అన్ని వసతులు క్వాలిఫైడ్ టీచర్‌లు కలిగిన ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య అందుతుందని తెలిపారు. బడీడు పిల్లలందరిని విధిగా ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల భవిష్యత్తు దాగి ఉందని అన్నారు. ఈకార్యక్రమంలో జెడ్పిహెచ్ఎస్ చెరుకుపల్లి ఉపాధ్యాయ బృందం, ప్రజా ప్రతినిధులు చురుగ్గా పాల్గొన్నారు. ప్రతి ఇంటికి వెళ్లి పిల్లల వివరాలను సేకరించి, బడి బయట ఉన్న పిల్లలను గుర్తించి వారిని తిరిగి పాఠశాల బాట పట్టించేలా తల్లిదండ్రులను ప్రోత్సహించారు. తమ పిల్లల ఉజ్వల భవిష్యత్తు కోసం ప్రభుత్వం కల్పిస్తున్న ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# మహనీయుల స్ఫూర్తితో జయంతి ఉత్సవాలు

## కలెక్టర్ బి.చంద్రశేఖర్



**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ :** మహనీయుల జయంతి ఉత్సవాలను వారి స్ఫూర్తితో ఘనంగా నిర్వహించుకోవాలని జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్ పిలుపునిచ్చారు. ఏప్రిల్ నెలలో జరగనున్న డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్, జ్యోతిబాపూలే, డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతుల ఏర్పాట్లపై మంగళవారం ఉదయాదిత్య భవన్‌లో వివిధ సంఘాల ప్రతినిధులతో ముందస్తు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మహనీయుల జయంతులను కేవలం వేడుకలుగా కాకుండా, వారి ఆలోచనలు, ఆశయాలను అనుసరించేలా కార్యక్రమాలు చేపట్టాలని అన్నారు. ఆయా వర్గాల అభివృద్ధి, సంక్షేమానికి ప్రత్యేకంగా దృష్టి సారించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు జయంతి ఉత్సవాలు నిర్వహించేందుకు సర్క్యులర్ జారీ చేయనున్నట్లు తెలిపారు.హాస్టల్ విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు చర్యలు తీసుకుంటామని,విద్యార్థులకు మహనీయుల చరిత్రపై అవగాహన కల్పించే కార్యక్రమాలు చేపడతామని చెప్పారు. జయంతి రోజున వివిధ సంక్షేమ పథకాల కింద లబ్ధిదారులకు ప్రయోజనాలు అందజేయనున్నట్లు వెల్లడించారు. ఎస్సి,ఎస్‌టి సమస్యల పరిష్కారానికి అవసరమైతే ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈసమావేశంలో అదనపు కలెక్టర్ వై.అశోక్ రెడ్డి, అడిషనల్ ఎస్‌పి రమేష్,సాంఘిక సంక్షేమ శాఖ డీడీ శశికళ, గృహనిర్మాణ శాఖ పీడీ రాజకుమార్, జిల్లా బీసీ సంక్షేమ అధికారి సంజీవ్, జెడ్‌పి సీఈఓ ప్రేమకరణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాపాలన సభల్లో రైతు సమస్యలు పరిష్కరించాలి



**ప్రజాపక్షం/వైరా:** రాష్ట్ర ప్రభుత్వం ఏప్రిల్ 2 నుంచి నిర్వహించే ప్రజాపాలన సభలు రైతు సమస్యలు పరిష్కార వేదికగా నిర్వహించాలని, ప్రజాపాలన సభల్లో మొక్కజొన్న, వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు డిమాండ్ చేశారు. మంగళవార ంవైరా బో డేపూడి వెంకటేశ్వరరావు భవన్‌ంఓల రైతు సంఘం పట్టణ అధ్యక్షులు మల్లెంపాటి రామారావు అధ్యోతన జరిగిన తెలంగాణ రైతు సంఘం వైరా పట్టణ, మండల కమిటీ సంయుక్త సమావేశంలో రాంబాబు మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో రైతులు మొక్కజొనేన వరి, ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం కాకపోవడం మరోవైపు వాతావరణం మార్పులు అకాల వర్షాలు హెచ్చరికలు, మధ్య తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. రైతులు విక్రయంకు సిద్ధంగా ఉంచిన మొక్కజొన్న వరి ధాన్యం కొనుగోలు కోసం కేంద్రాయలు వెంటనే ప్రారంభించాలని , లేకపోతే అ కాల వర్షాలు హెచ్చరికలు నేపధ్యంలో అతి తక్కువ ధరకు ప్రైవేటు వ్యాపారులకు రైతులు విక్రయం చేసే పరిస్థితి నెలకొంది అన్నారు. కేంద్ర, రాష్ట్ర బడ్జెట్‌లో వ్యవసాయ రంగానికి నిధులు కేటాయింపులు తక్కువ చేయడం వలన రైతులపై ఎరువులు భారం పెరిగే అవకాశం ఉందన్నారు. సోమవరం రెవిన్యూలో నిషేధిత జాబితాలో ఉంచిన సాగు భూములను ఆ జాబితాలో నుంచి తొలగించాలిన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో తెలంగాణ రైతు సంఘం మండల కార్యదర్శి కిలారు శ్రీనివాసరావు, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి తూము సుధాకర్, హరి వెంకటేశ్వరరావు, కామినేని రవి, వెంపటి రాజా, శీలం వెంకటరెడ్డి, గాలి అరుణ, చింతనిప్పు చంద్రరావు, నల్లమల కోటేశ్వరరావు, షేక్ మజీద్‌బీ, షేక్ రహీనా, యనమద్ది రామకృష్ణ, నర్వనేని సత్యం, దొంతిబోయినఅచ్చారావు, వడ్లమూడి మధు, గుమ్మా మురళి, చిత్తారు మురళి తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుంచి ఇంటింటికి సిపిఐ

**-గోవిందాపురం(ఎల్)లో ప్రారంభించనున్న తోట**



**ప్రజాపక్షం/బోనకల్:** భారత కమ్యూనిస్టు పార్టీ ఖమ్మం జిల్లా సమితి ఇంటింటి సిపిఐ కార్యక్రమాన్ని చేపట్టినట్టు సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు యంగల ఆనందరావు కోరారు. మండలంలోని ముష్టికుంట్లలో విలేకరుల సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆనందరావు మాట్లాడుతూ ఏప్రిల్ ఒకటి నుంచి పది రోజుల పాటు మండలంలోని ప్రతి గ్రామం, ప్రతి వార్డుల సమస్యలను గుర్తించడం జరుగుతుందని అన్నారు. సమస్యల పరిష్కార దిశగా కార్యాచరణ రూపొందిచండం, పార్టీ సంస్థాగత నిర్మాణం, సభలు, సమావేశాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఎన్నికల్లో కాంగ్రెస్ ఇచ్చిన ఇందిరమ్మ ఇళ్లు, ఇళ్ల స్థలాలు, మహిళలకు రూ.2500, ఆటో కార్మికులకు చేయూతనివ్వాలని, జర్నలిస్టులకు, ఉద్యమకారులకు ఇళ్లు, ఇళ్ల స్థలాలు ఇవ్వాలని కోరారు. ఎల్1, ఎల్2, ఎల్3 లిస్టులో ఉన్న అర్హులకు బేస్‌మెంట్ కట్టారని, కొంత పనులు జరిగాయని ఎంపిక చేయకపోవడంతో నిరుపేదలు ఆవేదన గురువుతున్నారని, రెండవ లిస్టులో అటువంటి అవకాశం కల్పించాలన్నారు. గత ప్రభుత్వంలో ఆర్వోబి బ్రిడ్జి కింద ఉన్న చిరు వ్యాపారుల బడ్డీలను తొలగించడంతో అనేక మంది ఎటువంటి ఆదాయం లేక కుటుంబాన్ని భారంగా వెల్లదిస్తున్నారన్నారు. అర్ అండ్‌బి పక్కన ఉన్న ప్రభుత్వ కార్యాలయాల వద్ద కాంప్లెక్స్‌లను నిర్మించి చిరువ్యాపారులకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రజలను చైతన్యవంతం చేసే దిశగా ఏప్రిల్ ఒకటిన గోవిందాపురం(ఎల్) గ్రామంలో ప్రారంభించి 10 వరకు ఇంటింటికి సిపిఐ కార్యక్రమాన్ని కొనసాగిస్తామని ఆనందరావు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ఏప్రిల్ 1 గోవిందాపురం (ఎల్)తో పాటు లక్ష్మీపురం గ్రామంలో కూడా నిర్వహిస్తున్నామని తెలిపారు. కార్యకర్తలు, సానుభూతిపరులు పెద్ద ఎత్తున పాల్గొని సిపిఐ ఇంటింటి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు.

# 20వ వార్డులో విద్యుత్ స్తంభాల ఏర్పాటు

**పర్యవేక్షించిన కౌన్సిలర్ వుంధ్రు వరలక్ష్మి**





**ప్రజాపక్షం/వైరా:** వైరా మున్సిపాలిటీ పరిధిలోని 20వ వార్డులో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి విద్యుత్ తీగలు ప్రమాదకరంగా ఉన్న విషయాన్ని వార్డు కౌన్సిలర్ వుంధ్రు వరలక్ష్మి శ్యామ్‌బాబు విద్యుత్ అధికారుల దృష్టికి తీసుకుపోవడంతో అధికారులు ఇందిరమ్మ ఇళ్లు నిర్మించే ప్రాంతంలో విద్యుత్ సమస్య లేకుండా ఎత్తుగా హైలెవెల్‌లో తీగలు ఉండే విధంగా ఎత్తైన పోల్స్‌ను నాలుగు ప్రాంతాల్లో ఏర్పాటు చేశారు. మంగళవారం విద్యుత్ స్థంబాలు ఏర్పాటు చేయడాన్ని వార్డు కౌన్సిలర్ వుంధ్రు వరలక్ష్మి శ్యామ్‌బాబు పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో లయన్ ఐ కేర్ హాస్పిటల్ నిర్వాహకులు వుంధ్రు శ్యామ్‌బాబు, లైన్ ఇన్స్‌పెక్టర్ బెనర్జీ, బీక్యా తదితరులు పాల్గొన్నారు.

# నేడు సాగర్‌లో దాసి సుదర్శన్ సంస్మరణ సభ

**ప్రజాపక్షం/నందికొండ :** ప్రముఖ చిత్రకారుడు దాసి సుదర్శన్ ద్వితీయ వర్ధంతి సందర్భంగా నేడు నాగార్జునసాగర్‌లో స్మారక సదస్సు నిర్వహించనున్నారు. భారతీయ సంస్కృతి మానవీయ విలువలు, సమాజ వికాసంలో పుస్తకాల పాత్ర అంశాలపై చర్చలు జరుగనున్నాయి. పలువురు రచయితలు, కళాకారులు పాల్గొననున్నారు. సాయంత్రం యుద్ధం–శాంతి కవితా సంకలనాన్ని డాక్టర్ జల్ది విద్యాధర్ ఆవిష్కరించనున్నారు.

# టిఆర్ఎస్ నాయకులు చేయూత

**ప్రజాపక్షం/త్రిపురారం :** మండల కేంద్రానికి చెందిన జూకటి ఇజ్రాయిల్ అనారోగ్యంతో మృతి చెందగా,టిఆర్ఎస్ నాయకులు కుటుంబానికి చేయూత అందించారు. విషయం తెలుసుకున్న త్రిపురారం మాజీ సర్పంచ్ అనుముల శ్రీనివాస్ రెడ్డి మృతదేహానికి నివాళులర్పించి,దహన సంస్కారాల నిమిత్తం రూ.5వేలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా స్థానిక నాయకులు బాధిత కుటుంబానికి సానుభూతి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో టిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు జంగిల్ శ్రీనివాస్, చింతకాయల యాదయ్య, సైదమ్మ, చంద్రశేఖర్, కుమ్మరి విజయ్, నరసింహ, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# గోపాల మిత్రులకు గుర్తింపు, కనీస వేతనం కల్పించాలి



**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** తెలంగాణ రాష్ట్ర పశుసంవర్ధక శాఖ సెక్రటరీ విడుదల చేసిన జిఒ నెం.89 ప్రకారం గోపాల మిత్రులకు ప్రభుత్వ పరంగా గుర్తింపు కల్పించాలని జిల్లా పశుసంవర్ధక సంచాలకులు డాక్టర్ జి.వి రమేష్‌కు వినతి పత్రం సమర్పించారు.ఈ సందర్భంగా జిల్లా సంఘం అధ్యక్షుడు కావాటి యాదయ్య,వర్కింగ్ ప్రెసిడెంట్ చేరుకు శ్రీనివాస్‌లు మాట్లాడుతూ గోపాల మిత్రులకు నెలకు రూ.26 వేల కనీస వేతనం అందించడంతో పాటు, ప్రతి కుటుంబ సభ్యునికి రూ. 6 లక్షల ప్రమాద బీమా, రూ.10 లక్షల మెడికల్ ఇన్సూరెన్స్ కల్పించాలని కోరారు.అలాగే గత 25 సంవత్సరాలుగా సేవలు అందిస్తున్న గోపాల మిత్రులలో 10 సంవత్సరాల సర్వీస్ పూర్తి చేసిన అర్హులను శాఖలో ఖాళీగా ఉన్నఆఫీస్ సబార్డినేట్ పోస్టుల్లో భర్తీ చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలోప్రధాన కార్యదర్శి నూక మల్లేష్, కోశాధికారి యర్రోళ్ల సురేష్, సభ్యులు కదిరే దానయ్య, సైదులు, నాగేష్, రవి, ప్రసాద్, శంకర్, మున్న, ప్రవీణ్, వెంకటేశ్వర్లు, లాల్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు డ్రగ్స్, రోడ్డు భద్రతపై అవగాహన



**ప్రజాపక్షం/నందికొండ :** స్థానిక పైలాన్ కాలనీ పాలిటెక్నిక్ కళాశాలలో మంగళవారం విద్యార్థులకు మత్తు పదార్థాల నివారణ, రోడ్డు భద్రతపై పోలీసులు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. టౌన్ ఎస్ఐ ముత్తయ్య మాట్లాడుతూ యువత డ్రగ్స్ వంటి వ్యసనాలకు దూరంగా ఉండాలని, అవి భవిష్యత్తును దెబ్బతీస్తాయని హెచ్చరించారు. అలాగే రోడ్డు భద్రత నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఐలయ్య, హెడ్ కానిస్టేబుల్ శంకర్ బాబు సతీష్ రెడ్డి జావేద్ సతీష్ పాల్గొన్నారు.

# ఈప్రాంత అభివృద్ధి కోసం సొంత ప్రభుత్వాన్ని ప్రశ్నించిన ఎమ్మెల్యే



**ప్రజాపక్షం/మునుగోడు :** ఈప్రాంతం అభివృద్ధి కోసం తన సొంత ప్రభుత్వాన్ని లెక్కచేయకుండా మునుగోడు నియోజకవర్గ ప్రజల శ్రేయస్సు కొరకు ప్రశ్నించిన గొప్ప నాయకుడు మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అని రత్తిపెల్లి మాజీ సర్పంచ్ మాధగోని రాజేష్ గౌడ్ అన్నారు.మంగళవారం మండల కేంద్రంలో స్థానికంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ అసెంబ్లీలో సమావేశాల్లో మునుగోడు నియోజకవర్గం లోని ప్రధాన సమస్యలైన సాగునీరు విద్యావ్యవస్థ ఇతర సమస్యలపై ప్రజల పక్షాన నిలబడి ప్రభుత్వాన్ని ప్రశ్నించిన గొప్ప నాయకుడని అన్నారు. ప్రజా సమస్యలపై నిత్యం అసెంబ్లీలో ప్రశ్నిస్తున్న తీరును ఆయనను మరి కొంతమంది ఎమ్మెల్యేలకు దిక్సూచిలా మారారని అన్నారు.

# మినరల్ వాటర్ ప్లాంట్ ప్రారంభం

**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** ఖమ్మం లకారం ట్యాంక్ బండ్‌పై డిస్ట్రిక్ ఎన్ఆర్ఐ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మినరల్ వాటర్ ప్లాంట్‌ను మేయర్ పును కొల్లు నీరజ ప్రారంభించారు. డిస్ట్రిక్ ఎన్ఆర్ఐ ఫౌండేషన్, ఖమ్మం కార్పోరేషన్ సహకారంతో లకారం ట్యాంక్‌బండ్ వద్ద ఏర్పాటు చేసిన శుద్ధి చేసిన మంచినీటి కేంద్రంను మేయర్ నీరజ, తానా మాజీ అధ్యక్షులు తాళ్లూరి జయశేఖర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ లకారం ట్యాంక్‌బండ్‌కు వచ్చే సందర్శకులకు, వాకర్స్‌కు ఉపయోగపడే విధంగా మినరల్ వాటర్ ప్లాంట్‌ను ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు.